www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 16 నవంబర్ 2024
5
తూర్పుగోదావరి






ఇది కలెక్టరేట్‌కు కూతవేటు దూరంలో ఉన్న రాజమహేంద్రవరం రూరల్ ఎంపిడిఒ కార్యాలయం... శుక్రవారం ఉదయం 10.40 నిమిషాలకు అధికారులు, సిబ్బంది లేకపోవడంతో ఇలా దర్శనమిచ్చింది. పనుల కోసం వచ్చినవారు ఖాళీ కుర్చీలు చూసి వెనుదిరగాల్సి వచ్చింది.
: ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్ ::

కొనలేం... తినలేం...

- దిగిరాని కూరగాయల ధరలు
- కార్తీకం ప్రభావంతో మరింత పెరుగుదల
- కొనుగోలు దారుల బెంబేలు



ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

జిల్లాలో కూరగాయల ధరలు దిగిరానంటున్నాయి. కాలమేదైనా పెరుగుతున్న ధరలు సగటు మనిషిని అతలాకుతలం చేస్తున్నాయి. మూడు నెలలుగా కూరగాయల ధరలు అదుపు తప్పాయి. కార్తీక మాసం కావడంతో మరింత ప్రియం అయ్యాయి. జిల్లాలో గణనీయమైన కూరగాయల సాగు విస్తీర్ణం ఉంది. అయితే డిమాండ్‌కు తగ్గట్టుగా ఉద్యానవన శాఖ ముందస్తు చర్యలు తీసుకోకపోవడంతో రైతులు కూరగాయల సాగు చేసేందుకు ముందుకు రావటంలేదు. దీంతో ఇతర ప్రాంతాల నుంచి కూరగాయలను దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఈ ఏడాది భారీ వర్షాలకు ఉన్న కాస్త పంటలు నేలమట్టం కావడంతో ధరలు మరింత ఎగబాకాయి. మరోవైపు వ్యాపారుల కృత్రిమ కొరతతో ధరలకు కళ్లెం పడట్లేదు.

ధరల పెరుగుదలతో జనం బెంబేలు

జిల్లాలో గత కొన్ని రోజులుగా రికార్డు స్థాయిలో కూరగాయల ధరలు మండిపోతున్నాయి. జిల్లాలోని ప్రస్తుతం ధరలు ఈ విధంగా ఉన్నాయి. వంకాయలు కేజీ రూ.52, దొమ్మెరు కాయలు రూ.80, బెండకాయలు రూ.64, కాకరకాయలు రూ.44, బీరకాయలు రూ.72, దొండకాయలు రూ.62, గోరుచిక్కుడు రూ.52, దోసకాయ రూ.44, ఆనపకాయ ఒక్కటి రూ.45, చిక్కుళ్లు కేజీ రూ.120 చొప్పున విక్రయాలు జరుగుతున్నాయి. క్యాప్సికమ్, ఫ్రెంచ్ బీన్స్ రూ.74, చిలకడ దుంపలు 40, అల్లం రూ.128 చొప్పున ధరలు ఉన్నాయి. మునగ పెద్దది రూ.15కి చేరింది. వెల్లుల్లి కేజీ రూ.320కి చేరింది. బహిరంగ మార్కెట్లో కిలో రూ.20 నుంచి రూ.30 అదనంగా విక్రయాలు జరుగుతున్నాయి. రైతు బజార్లలో నాణ్యత లేమి వెంటాడుతోంది. రైతు బజార్లలో రైతుల నుంచి వ్యాపారులు టోకుగా కొనుగోలు చేయటమే ఈ దుస్థితికి కారణమని తెలుస్తోంది. హోటల్స్‌కు, కర్రీ పాయింట్స్‌కు పెద్ద ఎత్తున తరలిపోవటంతో కొనుగోలు దారులకు నాణ్యత లేని కూరగాయలు మిగులుతున్నాయి.

జిల్లాలో 32వేల ఎకరాల్లో కూరగాయల సాగు

జిల్లాలో ఖరీఫ్ సీజన్‌లో 32,500 ఎకరాల్లో కూరగాయల సాగు జరుగుతుంది. రబీ సీజన్‌లో 75 వేల ఎకరాల్లో కూరగాయల సాగు జరుగుతుంది. రంగంపేట, సీతానగరం, కోరుకొండ, పెరవలి, ఉండ్రాజవరం తదితర మొత్తం 10 మండలాల్లో కూరగాయలను రైతులు సాగు చేస్తున్నారు. కూరగాయల సాగును చేసేందుకు అన్నదాతలకు అవగాహన కరువవుతోంది. సాగు అనుభవంతోనే అక్కడక్కడ సాగు చేస్తున్నప్పటికీ.. జిల్లాలో డిమాండ్‌కు సరిపడా కూరగాయల సాగు కావడం లేదని తెలుస్తోంది. సాగుకు ప్రణాళికలు రూపొందించి వివిధ రకాల కూరగాయల విత్తనాలను అందుబాటులో ఉంచాల్సినప్పటికీ అధికార యంత్రాంగం ఆ దిశగా చర్యలు తీసుకోవటంలేదు. అలాగే జిల్లా వాతావరణ పరిస్థితులకు తట్టుకునే విత్తనాలను ఎంపిక చేసి రైతులకు అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. రైతు బజార్లలో కూరగాయలు నాణ్యత లేకపోవడంతో దిగుబడులు తగ్గి నష్టాల పాలు కావాల్సి వస్తోందంటున్నారు. కొన్ని సార్లు చీడపీడలు ఆశించడంతో తీవ్రంగా నష్టపోతున్నామని, కూరగాయల సాగు జోలికి వెళ్లడం లేదంటున్నారు.

మూడు నెలలుగా ధరలు తగ్గటం లేదు

గత 3 నెలలుగా కూరగాయల ధరలు తగ్గడంలేదు. తాజాగా కార్తీక మాసం కావటంతో మరింత ప్రియం అయ్యాయి. కూరగాయలు ఏది కొనాలన్నా రూ.50 పై మాటే. రూ.200 వెచ్చించినా నాలుగు రకాలు రావటంలేదు. బహిరంగ మార్కెట్లో ధరలు మరింత అధికంగా ఉన్నాయి. అధికారులు ధరల నియంత్రణ దృష్టి సారించాలి. సామాన్యులకు కూరగాయలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి.

- కె. గోపాలరావు కొనుగోలుదారుడు, గణేష్ చౌక్ రైతు బజారు

ఇలాగైతే బతికేదెలా..?

కూరగాయల ధరలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. కేజీ రూ.20 లోపు ఉండే కూరగాయలు ఇప్పుడు రూ.50కి తక్కువ లేదు. ఇలాగైతే సామాన్యులు ఎలా బతకాలి. ధరలపై నియంత్రణ కొరవడింది. ప్రభుత్వం ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలి. రైతు బజార్లలో కూరగాయలు నాణ్యత ఉండట్లేదు. కొంత మేర అక్కడ ధరలు తక్కువగా ఉన్నా నాణ్యత లేకపోవడంతో కొనుగోలు చేయలేకపోతున్నారు.

- యు.శాంతిసరస్వతి, ఆదర్శ్‌నగర్, రాజమహేంద్రవరం


శిక్షణకు హాజరైన ఎన్నికల అధికారులు

పారదర్శకంగా ఎన్నికల కోడ్ అమలు

డిఆర్ఒ సీతారామమూర్తి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

ఉమ్మడి పూర్వపు ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికల్లో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ బృందాలు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో పారదర్శకంగా వ్యవహరించాలని జిల్లా రెవెన్యూ అధికారి టి.సీతారామమూర్తి అన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంసిసి బృందాల సభ్యులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి డిఆర్ఓ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికల్లో బరిలో ఉండే అభ్యర్థులు, పార్టీల ప్రతినిధులు ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై ప్రతికల్లో వార్తలు, ఫిర్యాదులు వస్తున్న వాటిని పరిగణలోకి తీసుకోవాలన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో సీ విజిల్ విధానంలో కూడా ఫిర్యాదులు ఆధారంగా ఎంసిసి బృందాలు కోడ్ ఉల్లంఘన గుర్తించి, ఆయా అభ్యర్థులకు నోటీసు ఇవ్వాలని తెలిపారు. ఎంసిసి మార్గదర్శకాల నియమావళి పుస్తకాలు ఇవ్వడంతో పాటు మాస్టర్ ట్రైనర్ ద్వారా అవగాహన కల్పించడం, సందేహాల నివృత్తి చేయడం కోసం ఈ శిక్షణ తరగతులు నిర్వహించామన్నారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ఎంపిడిఒలు, ఇతర సమన్వయ శాఖల అధికారులు హాజరయ్యారు.

అసభ్యకర పోస్టులు పెడితే కఠిన చర్యలు : ఐజి

ప్రజాశక్తి- గోకవరం


పోలీస్ స్టేషన్లో రికార్డులను పరిశీలిస్తున్న ఐజి

సోషల్ మీడియా, వాట్సప్ గ్రూపుల్లో అసభ్యకరమైన పోస్టులను పెడితే చట్టపరమైన చర్యలు తప్పవని ఏలూరు రేంజ్ ఐజి జివిజి.అశోక్‌కుమార్ హెచ్చరించారు. శుక్రవారం ఆయన గోకవరం పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. స్టేషన్‌లో రికార్డులు, సిసి కెమెరాలను పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాట్సప్ గ్రూపుల్లో వచ్చే అసభ్యకరమైన పోస్టులకు ఆ గ్రూప్ అడ్మిన్లపై చర్యలు ఉంటాయని తెలిపారు. నేరాలు అరికట్టడంలో సిసి కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. జూదాలను అరికట్టేందుకు తగిన చర్యలుతీసుకోవాలని ఆయా పోలీసు సిబ్బందికి ఆదేశాలు ఇచ్చామన్నారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలను నాటారు. అనంతరం స్థానిక దేవిచౌక్‌లోని శ్రీకనకదుర్గ ఆలయాన్ని సందర్శించారు. అర్చకులు ఆలయ మర్యాదలతో ఆయనకు స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట ఎస్‌పి నరసింహకిషోర్, అడిషనల్ ఎస్‌పి సుబ్బరాజు, కోరుకొండ సిఐ సత్యకిషోర్, గోకవరం ఎస్ఐ పవన్‌కుమార్, సిబ్బంది ఉన్నారు.

ఆర్ అండ్ ఆర్ కాలనీలో శానిటేషన్ పనులు

ప్రజాశక్తి-గోకవరం

మండలంలోని కృష్ణునిపాలెం పంచాయతీ పరిధిలో ఆర్ అండ్ ఆర్ కాలనీలో శానిటేషన్ పనులు జరుగుతున్నాయి. ఈ పనులను కృష్ణునిపాలెం పంచాయతీ కార్యదర్శి రమణకుమారి దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ప్రతిరోజు ప్రతి గ్రామం వెళ్లి శానిటేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ప్రస్తుతం కృష్ణునిపాలెం పరిధిలో ఆర్ అండ్ ఆర్ కాలనీలో ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. మైనర్ పంచాయతీ కావడం, నిధులు అంతంత మాత్రంగానే ఉండటంతో శానిటేషన్ నిర్వహణ భారంగా మారిందన్నారు. దేవీపట్నం మండలంలోని సుమారు 18 గ్రామాలకు చెందిన నిర్వాసితులు ఆర్ అండ్ ఆర్ కాలనీలో ఉంటున్నారన్నారు. కృష్ణుని పాలెంలో కలవడం వల్ల పంచాయతీపై భారం పెరిగిందన్నారు. నిర్వాసితులు వచ్చారు గాని, ఆ మేరకు పంచాయతీకి నిధులు రావడం లేదన్నారు. కాలనీలో పూర్తి శానిటేషన్ చేయాలంటే భారీగా నిధులు అవసరమని తెలిపారు.


శానిటేషన్ పనులను పర్యవేక్షిస్తున్న పంచాయతీకార్యదర్శి రమణకుమారి


వెంకటేశ్వరరావును సత్కరిస్తున్న సిబ్బంది

ఆసుపత్రికి ఎసి బహూకరణ

ప్రజాశక్తి-గోకవరం

ఎంఎల్‌ఎ జ్యోతుల నెహ్రూ పిలుపు మేరకు కొత్తపల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు, రిటైర్డ్ ఒఎన్‌జిసి ఉద్యోగి దిండి వెంకటేశ్వరరావు శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రికి ఎసిని బహూకరించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎంఎల్‌ఎ నెహ్రూ పిలుపు మేరకు సేవా కార్యక్రమంలో పాల్గొంటున్నానన్నారు. ఆసుపత్రి అభివృద్ధికి తన వంతు సహకారం అందించడం సంతోషంగా ఉందన్నార. తన తల్లిదండ్రులు దిండి నరసింహమూర్తి, నూకరాజమ్మ జ్ఞాపకార్థంగా అందించానన్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావును ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ మంగరౌతు రామకష్ణ, జడ్‌పిటిసి మాజీ సభ్యులు పాలూరి బోసుబాబు, నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు బత్తుల సత్తిబాబు, మండల ప్రధాన కార్యదర్శి నలమహారాజు, పైలా శ్రీనివాస్‌రావు, కమిటీ సభ్యులు రాయవరపు శ్రీనివాసరావు, పిట్టా అరుణ్, అల్లాడ అరుణ, దిండి రాజు, అడబాల సింగరయ్య, మండిగ గంగాధర్, మింది నరేంద్ర, వేముల ఎర్రబాబు, దిండి సూరిబాబు, దిండి ప్రసాద్, దిండి నరసింహమూర్తి, పడగల అప్పారావు, సురేష్, గోవింద్, రాజుబాబు, సతీష్, ఈశ్వరరావు పాల్గొన్నారు.

విద్యారంగ రక్షణకు సంఘటిత పోరాటం

యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షరీఫ్

ప్రజాశక్తి- గోకవరం

విద్యారంగ పరిరక్షణకు సంఘం పరంగా సంఘటితంగా పోరాడాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షరీఫ్ పిలుపునిచ్చారు. గోకవరం ఎంఆర్‌సి భవనంలో శుక్రవారం యుటిఎఫ్ గోకవరం మండల శాఖ స్వర్ణోత్సవ మహాసభ జరిగింది. ఈ సభకు షరీఫ్, జిల్లా కార్యదర్శి కె.నాగభూషణం హాజరయ్యారు. ఈ సందర్భంగా షరీఫ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యా రంగాన్ని కాపాడుకోవడానికి, పాలకులు, అధికారులు ప్రవేశపెట్టిన విద్యా వ్యతిరేక విధానంపై సంఘంగా పోరాడాలన్నారు. రాబోయే ఎంఎల్‌సి ఎన్నికల్లో యుటిఎఫ్ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలన్నారు. అనంతరం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల గౌరవ అధ్యక్షులుగా ఎస్.కుమార్, అధ్యక్షులుగా ఆర్.హరినాథ్, ఉపాధ్యక్షులుగా కె.శ్రీనివాస్, కోశాధికారిగా పివివిఎస్ఆర్.త్రిమూర్తులు, ఆడిటర్‌గా టివివిఆర్ఎల్.నారాయణరావు, కార్యదర్శులుగా పివిఎస్ఎస్‌డి.ప్రసాద్, డి.సత్యనారాయణ, పి.బాలుదొర, వైబి.సుబ్రహ్మణ్యం, డి.గంగాధర్, కె.పావని, యు.సుబ్ర హ్మణ్యం, ఎస్.విశ్వనాథం, సిహెచ్.సతీష్‌బాబు, టి.మల్లేశ్వరి, ఎం.రత్నం ఎన్నికయ్యారు. ఎన్నికల పరిశీలకునిగా దయనిధి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కోరుకొండ యుటిఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు రాజేష్, శివబాబులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


యుటిఎఫ్ నూతన మండల కమిటీ సభ్యులు వీరే...


మార్గాని ని సత్కరిస్తున్న బ్యాంక్ అధికారులు

ఉత్తమ నర్సరీ రైతు మార్గానికి యుబిఐ సత్కారం

ప్రజాశక్తి- కడియం

గల్లీ నుంచి ఢిల్లీ వరకు తన నర్సరీ వ్యాపారాన్ని విస్తరించిన ఉత్తమ రైతు, శ్రీ వీరహనుమాన్ నర్సరీ అధినేత మార్గాని సత్యనారాయణను యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు ఘనంగా సత్కరించారు. యూనియన్ బ్యాంక్ అఫ్ ఇండియా 106వ వార్షికోత్సవ వేడుకలు రాజమహేంద్రవరం సూర్య గార్డెన్స్‌లో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్గాని సత్యనారాయణను ఆహ్వానించి ప్రత్యేకంగా సత్కరించారు. బ్యాంకు లావాదేవీల్లో నిజాయతీ నిబద్ధత కలిగిన ఉత్తమ రైతు మార్గాని సత్యనారాయణ అని యూనియన్ బ్యాంక్ అఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ విశ్వేశ్వరరావు అన్నారు. రైతు మార్గాని మాట్లాడుతూ నాటి ఆంధ్రాబ్యాంకు నుంచి నేటి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వరకు రెండు దశాబ్దాలుగా బ్యాంకు సేవలు పొందానని తెలిపారు. తనలాంటి వందలాదిమంది నర్సరీ రైతులకు బాసటగా కడియం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఛీఫ్ మేనేజర్ సుభాష్ పాల్గొన్నారు.

ఐక్యతతోనే సంఘం బలోపేతం

ప్రజాశక్తి-నల్లజర్ల

ఐక్యతతోనే సంఘం బలోపేతమవుతుంది యుటిఎఫ్ జిల్లా అసోసియేట్ అధ్యక్షురాలు ఎం.విజయగౌరి అన్నారు. నల్లజర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యుటిఎఫ్ మండల స్వర్ణోత్సవ మహాసభ జరిగింది. ఈ సభలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఎందరో నాయకుల త్యాగాలు, కృషి ఫలితంగా యుటిఎఫ్ ఆవిర్భవించిందన్నారు. నాయకులు సాధించి పెట్టిన సౌకర్యాలను పోగొట్టుకోకుండా ఐక్యమత్యంతో యుటిఎఫ్ సంఘాన్ని మరింత బలోపేతం చేసుకోవాలన్నారు. యుటిఎఫ్ ఉద్యమంలో మహిళల పాత్ర కీలకమని, ఉద్యమంలో చురుకుగా పాల్గొనాలని ఆమె పిలుపునిచ్చారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా పి.వి.అప్పారావు, మండల అధ్యక్షులుగా ఎస్ఎఫ్.ఆలీఅహ్మద్, అసోసియేట్ అధ్యక్షులుగా టి.నాగేశ్వరరావు, మహిళా అధ్యక్షురాలుగా కె.కృష్ణవేణి. ప్రధాన కార్యదర్శిగా బి.కిషోర్, కోశాధికారిగా జి.కృష్ణబాలాజీ, కార్యదర్శులుగా ఎం.విజయ్, డి.మోహన్‌రాజా, టిటి.స్వాతి, ఎస్.వీర్రాజు, ఎన్.ఉమామహేశ్వరరావు, జి.జయచంద్ర, ఎల్.నాగరాజు, పి.రాజేష్, పి.రేణుక, ఆడిటర్‌గా ఎస్.రాంబాబు, జిల్లా కౌన్సిలర్లుగా ఎస్ఎఫ్.ఆలీఅహ్మద్, బి.కిషోర్, పి.హేమంత్‌కుమార్, బి.వరలక్ష్మి, ఆర్.నిర్మల, కెఎస్.స్వామి, ఎం.శివకుమార్, కె.పావని ఎన్నికయ్యారు. ఎన్నికల పరిశీలకులుగా జిల్లా కార్యదర్శి సిహెచ్ఎస్ఎస్. మనోహర్ కుమార్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఐవి.సత్యం, యు.కామేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన మండల కమిటీ

నిడదవోలులో టిడిపి సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి - నిడదవోలు


నిడదవోలు పట్టణంలో 1, 2, 26 వార్డుల్లో శుక్రవారం టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ పార్టీ పట్టణ అధ్యక్షులు కొమ్మిన వెంకటేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి తిరుపతి సత్యనారాయణ ప్రారంభించారు. 29వ బూత్ కన్వీనర్ కొమ్మ వంశీకృష్ణ, 26వ వార్డు షేక్ ఫాతిమా మాజీ కౌన్సిలర్ భాస్కరపట్ల రాజారామ్మోహన్‌రాయ్, ఒకటో వార్డు టిడిపి ఇన్‌ఛార్జి ప్రత్తిపాటి కృష్ణమూర్తి, సాగరం, 26వ బూత్ కన్వీనర్ గారపాటి సత్యనారాయణ, రాజమండ్రి పార్లమెంట్ సభ్యులు లంకసాని అమ్మిరాజు, 33 బూత్ కన్వీనర్ కొమ్మోజు రామకృష్ణ, బైపే రాజేశ్వరరావు, కరీం తదితరులు పాల్గొన్నారు.

కొవ్వూరుపాడు హైస్కూల్ విద్యార్థులకు బహుమతులు

ప్రజాశక్తి - గోపాలవరం

వ్యాసరచన, వక్తృత్వం పోటీల్లో కొవ్వూరుపాడు హైస్కూల్ విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులు వచ్చాయని అల్లూరి బాపినీడు హైస్కూల్ ఇన్‌ఛార్జి ఉపాధ్యాయులు డి.శేషారత్నం తెలిపారు. వారు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు పొందారన్నారు. ఈనెల 13న కొవ్వూరు డివిజన్ స్థాయిలో వ్యాసరచన, వక్తృత్వం పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో కొవ్వూరు పాడు అల్లూరు బాపినీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 10వ తరగతి విద్యార్థిని మండేల్లి ప్రగతి వ్యాసరచనలో ప్రథమ బహుమతి, కనుమూరి లీలా సంతోషి వక్తృత్వంలో ద్వితీయ బహుమతి సాధించారన్నారు.

కార్టూ'నిజం'



మరణ శిక్షపై సీజేఐని మెప్పించిన ఏపి న్యాయవాది

ఆకట్టుకున్న పుస్తక ప్రదర్శనలు

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం పలు గ్రంథాలయాల్లో పుస్తక ప్రదర్శనలు నిర్వహించారు. వివిధ పాఠశాలల విద్యార్థులు వీటిని సందర్శించారు. **రాజమహేంద్రవరం** సీతంపేట గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన, డ్రగ్స్‌పై నియంత్రణ అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రిటైర్డ్ ఎల్‌ఐసి అధికారి చెక్క తాతారావు, జెవివి జిల్లా అధ్యక్షులు ఎం.మల్లికార్జున రావు, సామాజిక వేత్త గంటి సత్తిరాజు, మాజీ లైబ్రేరియన్ వి.లక్ష్మయ్య, పివి.రాంబాబు, ఎ.కృష్ణశర్మ హాజరయ్యారు. పుస్తక పఠనం ఆవశ్యకతను వారు విద్యార్థులకు వివరించారు. డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. గంటి సత్తిరాజు పేపర్‌తో తయారు చేసిన పెన్నులను విద్యార్థులకు అందించారు. ప్రగతి హై స్కూల్ నుంచి 41 మంది విద్యార్థులు వ్యాసరచన పోటీల్లో పాల్గొన్నారు ఎం.వీరలింగం, డి.రాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. **ఉండ్రాజవరం** శాఖా గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఎంఇఒ సిహెచ్.సక్కేనారాజు విద్యార్థులతో గ్రంథాలయ ప్రతిజ్ఞ చేయించారు. గ్రంథాలయాధికారి గుత్తికొండ కష్ణారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు చిత్ర లేఖనం పోటీలను నిర్వహించారు. డ్రాయింగ్ టీచర్ బొడ్డేటి శ్రీనివాసరావు, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు శ్రీనివాస్, కోట రామప్రసాద్, గుత్తికొండ స్రవంతి, సిఆర్‌పి పి.సాగర్, ఐ.జగదీష్, శ్రీనివాస్ పాల్గొన్నారు. **తాళ్లపూడి** శాఖా గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన, మాదక ద్రవ్యాల వినియోగం అనర్థాలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమాలకు సిహెచ్ ఆంజనేయులు గౌరవాధ్యక్షులుగా, ఎ.ప్రతాప్ అధ్యక్షులుగా వ్యవహరించారు. **చాగల్లు** శాఖా గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శనను ఇఒపిఆర్‌డి ఆర్.శ్రావణ్‌కుమార్ ప్రారంభించారు ఈ కార్యక్రమంలో రాజరాజేశ్వరి విద్యాలయ కరస్పాండెంట్ వివి.రామారావు, రిటైర్డ్ ఎంపిడిఒ రామారావు, రిటైర్డ్ ఎంఇఒ కోడి నాగేశ్వరరావు, కలవలపల్లి హై స్కూల్ హెచ్ఎం జెవి.శ్రీనివాస్, ఎస్‌విఆర్‌కె స్కూల్ హెచ్ఎం ఎన్.శ్రీనివాసరావు, తెలుగు టీచర్ హరిదాసు నాగేశ్వరావు , గ్రంథాలయ అధికారి గద్దె శ్రీనివాసరావు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. వ్యాసరచన పోటీ నిర్వహించారు **గోపాలపురం** గ్రంథాలయంలో పలు పాఠశాల విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. లైబ్రేరియన్ వి.సత్యనారాయణ వారోత్సవాల్లో భాంగా చదరంగం పోటీలు నిర్వహించామన్నారు. శార్వాణి స్కూలు, బిసి హాస్టల్ వెల్ఫేర్ స్కూల్, బాపూజీ కాన్వెంట్, గౌతమి జూనియర్ కాలేజీ నుంచి విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. సీనియర్స్ విభాగంలో శ్రీ గౌతమి కళాశాల విద్యార్థి ఎస్‌డిఎస్.గణేష్ ప్రథమ, డి .సందీప్ కుమార్ ద్వితీయ, బిసి హాస్టల్ విద్యార్థిని వై.లీలాభవాని తృతీయ స్థానంలో నిలిచారన్నారు. జూనియర్స్ విభాగంలో శార్వాణి స్కూల్ విద్యార్థి ఆర్.సాత్విక్, బిసి హాస్టల్ విద్యార్థి ఎస్‌కె.రెహనా, బాపూజీ పాఠశాల విద్యార్థి జి.అక్షయ్ వరుసగా మొదటి మూడు స్థానాల్లో నిలిచారని తెలిపారు. **నల్లజర్ల** శాఖ గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన నిర్వహించారు. మత్తు పదార్థాల వాడకం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి అభివృద్ధి కమిటీ అధ్యక్షులు బి.సుశీల, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు హాజరయ్యారు. లైబ్రేరియన్ ఎవి.రమణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.


పుస్తక ప్రదర్శనను ప్రారంభిస్తున్న ఎంఇఒ సక్కేనారాజు


గోపాలపురంలో చెస్ పోటీలు


తాళ్లపూడి శాఖా గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన

నేరాలు ఘోరాలు

సొసైటీ ఉద్యోగి అదృశ్యంపై కేసు

ప్రజాశక్తి-కోటనందూరు

అప్పలరాజుపేటకు చెందిన బంగారు వీర వెంకట సత్యనారాయణ వ్యవసాయ పరపతి సహకార కోపరేటివ్ సొసైటీలో పని చేస్తున్నారు. ఈ నెల 12 రోజువారీలాగే ఇంటి నుంచి బైకుపై బయటకు వెళ్లారు. ఆ రోజు నుంచీ ఇంటికి రాకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు, భార్య, బంధువులు స్నేహితులు వారి ప్రాంతాల్లో వెతికినప్పటికీ కనిపించ లేదు. దీంతో శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఆయన భార్య ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ టి.రామకృష్ణ తెలిపారు.

మద్యం సీసాలు స్వాధీనం ఇద్దరు అరెస్టు

ప్రజాశక్తి - పెద్దాపురం

జె.తిమ్మాపురం, గుడివాడ గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన దాడుల్లో 14 మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని ఇద్దరిని అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ సిఐ కెవివిడి.అర్జునరావు తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐ పి.చిట్టిబాబు, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ముగ్గురికి జరిమానా

ప్రజాశక్తి - జగ్గంపేట

జగ్గంపేట, గండేపల్లి మండలాల్లో శుక్రవారం స్థానిక సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో ముగ్గురికి జరిమానా విధించినట్లు సిఐ తెలిపారు. ఈ తనిఖీల్లో ముగ్గురికి రూ.10 వేల చొప్పున 30 వేల జరిమానా విధించగా ఒకరికి 3 రోజుల జైలు, ఒకరికి రెండు రోజుల జైలు శిక్ష పెద్దాపురం కోర్టు విధించినట్లు ఆయన తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే కఠిన చర్యలు తప్పవని సిఐ హెచ్చరించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-జగ్గంపేట

రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం జగ్గంపేటలో చోటుచేసుకుంది. స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం జగ్గంపేటకు చెందిన చోడసాని వెంకట రామస్వామి (35) తన వ్యాపారం ముగించుకుని ఇంటికి వెళ్లే సమయంలో పుష్కరకాలవ వద్ద వెనకనుంచి లారీ ఢీకొంది. స్థానికులు ఆసుపత్రికి తీసుకెళుతుండగా మార్గం మధ్యలో మృతి చెందినట్లు తెలిపారు.

పాదగయలో కార్తీక పౌర్ణమి పూజలు

ప్రజాశక్తి-పిఠాపురం

కార్తీక పౌర్ణమి సందర్భంగా పిఠాపురం పాదగయ క్షేత్రానికి యాత్రికుల రద్దీ పెరిగింది. శుక్రవారం వేకువజాము నుంచే యాత్రికులు కుటుంబ సమేతంగా ఆలయానికి చేరుకుని పుష్కరణిలో స్నానాలు ఆచరించి దీపాలు వెలిగించి పుష్కరణిలో వదిలారు. కుక్కుటేశ్వర స్వామికి ప్రత్యేక అభిషేకాలు, పురుహూతిక, రాజరాజేశ్వరి అమ్మవార్లకు, దత్తాత్రేయ స్వామికి పూజలు నిర్వహించారు. ఆలయ ఈఒ కె.జగన్మోహన్ శ్రీనివాస్, సూపరిటెండెంట్ వీరభద్రరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్‌గా నారాయణ స్వామి

ప్రజాశక్తి-ఏలేశ్వరం


నారాయణస్వామి

రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్‌గా 14వ వార్డు కౌన్సిలర్ మూది నారాయణస్వామి నియమితులయ్యారు. డైరెక్టర్‌గా మూది నారాయణస్వామి నియమితులు కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తూర్పు గోదావరి సంక్షేమం సంఘం నియోజకవర్గ అధ్యక్షుడిగా కొనసాగుతున్న నారాయణస్వామి గత ఎన్నికల్లో వరుపుల సత్యప్రభ, తంగెళ్ల శ్రీనివాస్ విజయానికి శక్తివంచన లేకుండా కృషి చేశారు. నారాయణస్వామికి పదవి లభించడం పట్ల ఎంఎల్ఎ సత్యప్రభ, టిడిపి నాయకులు బొదిరెడ్డి గోపాలకృష్ణ, గొల్లపల్లి బుజ్జి, కౌన్సిలర్లు ఎంపిటిసిలు అభినందనలు తెలిపారు.

కుక్కుటేశ్వర స్వామికి పట్టు వస్త్రాల సమర్పణ

ప్రజాశక్తి-పిఠాపురం

ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ తరపున పిఠాపురం జనసేన పార్టీ ఇన్‌చార్జి మర్రెడ్డి శ్రీనివాస్ శుక్రవారం శ్రీ ఉమా కుక్కుటేశ్వర స్వామి దేవస్థానంలో స్వామి వారికి, అమ్మవారికి పట్టు వస్త్రాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు రాబోయే రోజుల్లో రాష్ట్రం అన్ని రంగాల్లో ప్రగతి పథంలో ముందుకు సాగాలని, రాష్ట్ర ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తరపున కుక్కుటేశ్వర స్వామి, అమ్మవార్ల దీవెనలను కోరుకున్నట్లు శ్రీనివాస్ తెలిపారు.


ఆలయంలో పోటెత్తిన యాత్రికులు

భీమేశ్వరాలయానికి యాత్రికుల తాకిడి

ప్రజాశక్తి - సామర్లకోట

కార్తీక పౌర్ణమి సందర్భంగా శుక్రవారం యాత్రికులు అధిక సంఖ్యలో తరలి రావడంతో సామర్లకోట కుమార రామ భీమేశ్వరాలయం కిటకిటలాడింది. శుక్రవారం తెల్లవారుజామునే యాత్రికులు అధిక సంఖ్యలో తరలివచ్చి క్యూ లైన్లలో వేచివుండి భీమేశ్వర స్వామిని, అమ్మవారిని దర్శించుకున్నారు. తొలి అభిషేక పూజలు స్వామివారికి చేపట్టిన సమయానికే వేలకొలదిగా తరలి వచ్చారు. ఆలయ అన్నదాన ట్రస్ట్ ఆధ్వర్యంలో వేలాదిమందికి అన్నదానం చేపట్టారు. కాగా పంచారామ యాత్ర బస్సులు అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకోగా సుదూర ప్రాంతాలనుంచి వచ్చిన యాత్రికులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారి బళ్ల నీలకంఠం ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు.

యానాం వార్తలు


వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు

యానాంలో ఘనంగా బాలల దినోత్సవం

ప్రజాశక్తి - యానాం

విద్యాశాఖ, సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక చిల్డ్రన్స్ ఆడిటోరియంలో చిల్డ్రన్స్ డే వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పుదిచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు పాల్గొన్నారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులు విద్యతో పాటు క్రమశిక్షణ కూడా నేర్చుకుంటేనే ఉన్నత స్థానానికి ఎదుగుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎఒ మునిస్వామి, విద్యాశాఖ అధికారి పంపన లక్ష్మణ ప్రవీణ్, మున్సిపల్ కమిషనర్ ఖండవల్లి రామకృష్ణ, ఎడిపిసి కమిడి ప్రభాకర రావు, సోషల్ వెల్ఫేర్ అధికారి రెయ్యి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలల్లో చిల్డ్రన్స్ డే వేడుకలు

చిల్డ్రన్స్ డే సందర్భంగా పలు ప్రైవేట్ పాఠశాలల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక రీజెన్సీ పబ్లిక్ స్కూల్లో ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. హెచ్ఎం ప్రసాదరావు ఆధ్వర్యంలో బహుమతులు ప్రదానం చేశారు. యానాం చైల్డ్ లైన్ మానసిక వికలాంగుల పాఠశాలలో వేడుకలు నిర్వహించారు.

రొయ్యల చెరువుల రైతులకు సబ్సిడీ

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి ప్రభుత్వం ద్వారా నియోజకవర్గంలో ఉప్పునీటి రొయ్యల చెరువుల రైతులకు 2024-25 సంవత్సరానికి సంబంధించి ఇనుపుట్ సబ్సిడీ కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మత్స్యశాఖ అధికారి డి.గొంతియ్య శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఒక ఎకరానికి రూ.10 వేలు చొప్పున మూడు ఎకరాలకు సబ్సిడీ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ పథకం కేవలం కోస్టల్ ఆక్వాకల్చర్ అథారిటీలో రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారికి మాత్రమే వర్తిస్తుందని తెలిపారు. ఉప్పునీటి రొయ్యల చెరువుల రైతులందరూ మత్స్యశాఖను శాఖను సంప్రదించాలన్నారు. దరఖాస్తులకు డిసెంబర్ 15 ఆఖరి తేదీ అన్నారు.

ఘనంగా బిర్సా ముండా జయంతి

ప్రజాశక్తి - యానాం



ఐటిఐలో మొక్కలు నాటుతున్న విద్యార్థులు

భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో బిర్సా ముండా జయంతిని పురస్కరించుకొని జాతీయ గౌరవ దివస్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సుభాష్ చంద్రబోస్ ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో విద్యార్థులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఐటిఐ ప్రిన్సిపల్ చింతపల్లి కృష్ణ సుధాకర్, జిల్లా యువజన అధికారి తిర్రి గోపి, ఎన్ఎస్ఎస్, ఎన్‌వైకెఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

యానాంలో కో-ఆపరేటివ్ రిజిస్ట్రార్ పర్యటన

ప్రజాశక్తి - యానాం



పరిపాలనాధికారిని సత్కరిస్తున్న యశ్వంతయ్య

పుదుచ్చేరి కో-ఆపరేటివ్ రిజిస్ట్రార్ యశ్వంతయ్య యానాం పర్యటనలో భాగంగా ది కోపరేటివ్ స్టోర్స్‌ను శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా కో-ఆపరేటివ్ స్టోర్స్ అధికారులతో పలు అంశాలు చర్చించారు. ముందుగా స్టోర్స్ అధికారులు, డైరెక్టర్లు ఆయనను ఘనంగా సత్కరించారు. ప్రాంతీయ పరిపాలనాధికారి ఆర్ మునిస్వామిని రిజిస్ట్రార్ యశ్వంతయ్య మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు.


కేక్ కట్ చేసి సంబరాలు చేస్తున్న నాయకులు

గాడిమొగలో టిడిపి సంబరాలు

ప్రజాశక్తి- తాళ్లరేవు

ఎపి శాసనసభ విప్‌గా ముమ్మిడివరం ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజును నియమించడం పట్ల గాడిమొగలో టిడిపి నాయకులు సంబరాలు నిర్వహించారు. సంగాడి కామేశ్వరరావు అధ్యక్షతన కేక్ కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు. మాజీ జెడ్‌పిటిసి పెసింగి ఈశ్వరరావు, మల్లాడి వరదరాజు, కామేశ్వరరావు మాట్లాడారు. ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు విలువలతో కూడిన రాజకీయం వల్ల రెండోసారి ఎంఎల్ఎగా గెలుపొందారని, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆయన ప్రతిభను గుర్తించి విప్‌గా అవకాశం కల్పించారని అన్నారు. ఈ కార్యక్రమంలో లంకే నూకరాజు, అంగాడి తాతారావు, మల్లాడి సీతారామరాజు, పెసింగి నాగబాబు, రేకాడి రామారావు, సంగాడి అన్నవరం, బుజ్జి పాల్గొన్నారు.

ఉత్సాహంగా సత్యదేవుని గిరి ప్రదక్షిణ

ప్రజాశక్తి-శంఖవరం


గిరిప్రదక్షిణలో పాల్గొన్న యాత్రికులు

కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని అన్నవరం సత్యదేవుని గిరి ప్రదక్షిణ శుక్రవారం ఉల్లాసంగా సాగింది. అనంతరం కొండ దిగువ గుడిమెట్ల వద్ద దేవస్థానం ఇఒ కె.రామచంద్ర మోహన్, ఛైర్మన్ ఐవి రోహిత్ టెంకాయ కొట్టి ఆరంభించారు. అక్కడి నుంచి రత్నగిరి కొండ చుట్టూ 13 కిలోమీటర్లు ప్రదక్షిణ చేస్తూ మరలా గుడి వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు ప్రదక్షిణం దారి పొడవునా పాలు పండ్లు మంచినీరు ప్రసాదం వితరణ చేశారు. మధ్యలో సేద తీరేందుకు మౌలిక సదుపాయాలు కల్పించారు.

ఆరోగ్య కేంద్రంలో టాస్క్‌ఫోర్స్ తనిఖీలు

గొల్లప్రోలు : గొల్లప్రోలు పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ శుక్రవారం తనిఖీ చేసింది. ఈ సందర్భంగా జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ ప్రోగ్రాం అధికారి బి.విజయలక్ష్మి మాట్లాడుతూ వెల్‌నెస్ సెంటర్ పనితీరు మెరుగు పర్చుకోవాలని, రికార్డులు ఎప్పటికప్పుడు తప్పనిసరిగా పూర్తి చేయాలని రిపోర్టులను త్వరితగతిన నివేదించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిపిఎమ ఎన్‌హెచ్ ఎంజి.మహేశ్వరరావు, బి.సతీష్ ఆసుపత్రి వైద్యులు ఎస్.రామ్ కుమార్ పాల్గొన్నారు.

కంపోస్ట్ తయారీని సక్రమంగా నిర్వహించాలి

ప్రజాశక్తి - ఉండ్రాజవరం



సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ షెడ్‌లలో వర్మీ కంపోస్ట్ తయారీ, షెడ్ల నిర్వహణ సక్రమంగా జరిగేలా చూడాలని మండల శానిటేషన్ కో-ఆర్డినేటర్ కత్తుల ప్రకాష్ వడ్లూరు పంచాయతీ సిబ్బందికి సూచించారు. శుక్రవారం ఆయన వడ్లూరులో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించారు. సేకరించిన చెత్తను తడి, పొడి చెత్తగా వేరు చేయాలన్నారు. కుళ్లిన చెత్తతో వర్మీ కంపోస్టును తయారు చేయాలన్నారు. పొడి చెత్త అమ్మకం ద్వారా పంచాయతీ ఆదాయం పెంపొందించవచ్చన్నారు. ఇప్పటికే మండలంలోని కొన్ని గ్రామాల్లో మెరుగైన స్థాయిలో వీటిని నిర్వహిస్తున్నారన్నారు. మిగిలిన గ్రామాల్లోనూ ఆయా పంచాయతీ కార్యదర్శులు జిల్లా అధికారులు సూచన మేరకు ఈ కార్యక్రమంపై దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమం లో వడ్లూరు పంచాయతీ కార్యదర్శి రాజకుమార్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.


షరీఫ్‌ను సత్కరిస్తున్న మహమ్మద్ నజీరుద్దీన్

షరీఫ్ నియామకం పట్ల హర్షం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

మైనారిటీ వ్యవహారాల సలహాదారునిగా మహ్మద్ అహ్మద్ షరీఫ్ నియామకం పట్ల సాఫీ అసోసియేట్స్ డైరెక్టర్ మహ్మద్ నజీరుద్దీన్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహ్మద్ అహ్మద్ షరీఫ్ టిడిపిలో ఎంతో కాలంగా ఉన్నారన్నారు. పలు పదవులను సమర్థవంతంగా చేపట్టారన్నారు. ఆయన పనిని గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మైనారిటీ వ్యవహారాల సలహాదారుగా నియమించడం హర్షణీయమన్నారు. మరిన్ని పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా షరీఫ్‌ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.

ఆర్ అండ్ బి పనులకు రూ.2.61 కోట్ల మంజూరు

నిడదవోలు : నిడదవోలు నియోజకవర్గంలో ఆర్ అండ్ బి శాఖ పరిధిలో చేపట్టే నాలుగు పనులకు రూ.2.61 కోట్లను రోడ్లు భవనాల శాఖ మంత్రి జనార్దన్ రెడ్డి మంజూరు చేసినట్లు పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అడిగిన వెంటనే నిధులు మంజూరు చేసిన సిఎం చంద్రబాబుకు, మంత్రి జనార్దన్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే పనులు మొదలు పెట్టనున్నట్లు మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఘనంగా ఎంఎల్ఎ మద్దిపాటి పుట్టినరోజు

నల్లజర్ల : దూబచర్లలో ఎంఎల్ఎ మద్దిపాటి వెంకటరాజు పుట్టినరోజు వేడుకలు టిడిపి నాయకుల ఆధ్వర్యంలో గురువారం రాత్రి ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు ఏర్పాటుచేసిన సుమారు 30 కేజీల కేకును కట్ చేసి పంచారు. ఈ వేడుకల్లో టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు అప్పసాని రామకృష్ణ, ఎంపిటిసి సభ్యులు ఈడే శ్రీను, మానూరి భూలక్ష్మి, కూచిపూడి ఉదయ భాస్కరరావు, అభిమానులు, కార్యకర్తలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : తాడాల

కడియం : రాబోయే రోజుల్లో నియోజకవర్గంలోని సమస్యలపై అవగాహన కలిగించుకుంటూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తాడాల కొండరాజు తెలిపారు. మండలం బుర్రిలంక గ్రామానికి చెందిన ప్రముఖ నర్సరీ అధినేత, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తాడాల కొండరాజును కాంగ్రెస్ పార్టీ రాజమహేంద్రవరం రూరల్ కో-ఆర్డినేటర్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఐఎన్‌టియుసి స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ జెటి రామారావు మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టికె.విశ్వేశ్వరరెడ్డి అధ్వర్యంలో, ఎపి పిసిసి అధ్యక్షురాలు వైఎస్.షర్మిల నాయకత్వంలో రూరల్‌లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తామన్నారు. నిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతామన్నారు. కొండరాజుకు పలువురు అభినందనలు తెలిపారు.

మిడ్డే మీల్స్ వర్కర్లపై వేధింపులు ఆపాలి

ప్రజాశక్తి-ప్రత్తిపాడు

ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథక కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి రొంగల ఈశ్వరరావు డిమాండ్ చేశారు. మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద కార్మికులు శుక్రవారం ధర్నా నిర్వహించారు. యూనియన్ మండల అధ్యక్షురాలు అధ్యక్షురాలు సిహెచ్.వరలక్ష్మి, ఈశ్వరరావు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు ఏళ్ల తరబడి పని చేస్తున్నా కనీస వేతనాలు ఇవ్వడం లేదన్నారు. విద్యార్థులకు వంటలు చేస్తునాన సరిపడా బిల్లులు ఇవ్వడం లేదని, ఇచ్చినా సమయానికి ఇవ్వడం లేదన్నారు. రెండు నెలలుగా బిల్లులు, జీతాలు పడకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. సమస్యలు పరిష్కరించాలని నవంబర్ 22 జరుగుతున్న చలో కలెక్టరేట్‌కు మండలంలో ఉన్న కార్మికులు పెద్ద ఎత్తున తరలి రావాలన్నారు. అనంతరం ఎంఇఒ రాజబాబుకి వినపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిహెచ్.నాగసత్య, అనంతలక్ష్మి, సింగర్ లక్ష్మి, నాగలక్ష్మి, అర్జామణి, సుబ్బలక్ష్మి, సత్యవతి, బేబీ, కాంతం పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాలివ్వాలని నిరసన

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మున్సిపాలిటీ పరిధిలోని పులిమేరు దమ్ము పేటలో నివసిస్తున్న వారందరికీ ఇళ్ల పట్టాలు ఇవ్వాలని రైతు కూలీ సంఘం డిమాండ్ చేసింది. శుక్రవారం గ్రామంలో నిర్వహించిన అమరవీరుల సంస్మరణ సభలో రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా పేదలు దమ్ము పేటలో నివసిస్తున్నారన్నారు. వీరందరికీ ఇళ్ల పట్టాలు ఇచ్చి ఈ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కుంచే అంజిబాబు, వల్లూరి రాజబాబు, డి.సురేష్, బీడీలు నాగేశ్వరరావు, తోట వీరబాబు, అప్పల నరస, చిన్న వెంకటలక్ష్మి, పలివెల సత్తిబాబు పాల్గొన్నారు.


సభ్యత్వ నమోదును పరిశీలిస్తున్న వెంకటరమణ

టిడిపి సభ్యత్వ నమోదు పరిశీలన

ప్రజాశక్తి- సామర్లకోట

టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పార్టీ పరిశీలకులు బొల్ల వెంకట రమణ శుక్రవారం పరిశీలించారు. స్థానిక ఒకటో వార్డులో సభ్యత్వ నమోదును ఆయన పరిశీలించారు. వేగవంతంగా నమోదు చేపడుతున్న పార్టీ నాయకులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. భీమేశ్వరాలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్, రైతు సంఘం అధ్యక్షులు కంటే జగదీష్ మోహన్, పార్టీ పట్టణ కార్యదర్శి బడుగు శ్రీకాంత్, యమహా వాసు, రవి తదితరులు పాల్గొన్నారు.

సిఎం చంద్రబాబుకు ఎంఎల్ఎ జ్యోతుల కృతజ్ఞతలు

జగ్గంపేట : టిటిడి బోర్డు మెంబర్‌గా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎంఎల్ఎ, టిటిడి బోర్డు సభ్యుడు జ్యోతుల నెహ్రూ కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం చంద్రబాబును కలిసి మెమెంటో, తిరుపతి లడ్డూ ప్రసాదం అందజేశారు. ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ 74 ఏళ్ల వయసులో వెంకటేశ్వర స్వామి సేవ చేసుకునే భాగ్యాన్ని కల్పించిన చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. చంద్రబాబుతో గత 40 సంవత్సరాలుగా తనకున్న అనుబంధాన్ని చిత్ర రూపంగా ఫోటో ఫ్రేమ్‌లో అందించామని తెలిపారు.

ఆలయంలో అన్నదానం

ప్రజాశక్తి-పెద్దాపురం

స్థానిక మరిడమ్మ ఆలయంలో కరోనా వల్ల నిలిపివేసిన అన్నదాన కార్యక్రమాన్ని శుక్రవారం పౌర్ణమి సందర్భంగా ఆలయ అనువంశిక ధర్మకర్త డాక్టర్ చింతపల్లి బ్రహ్మాజీ, ఆలయ అసిస్టెంట్ కమిషనర్ కె.విజయలక్ష్మి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఆదివారం ఆలయంలో నిర్వహించే ఈ అన్నదాన కార్యక్రమాన్ని కరోనా కాలంలో నిలిపివేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఆసాదులు, అర్చకులు, వేద పండితులు, రంధి సత్యనారాయణ, తూతిక రాజు, పాలకుర్తి సతీష్, సక్కు, పిల్లా పెదకాపు, నాని, అల్లు ప్రసాద్, చంద్రముఖి పాల్గొన్నారు.